ఈనాడు
హనుమకొండ
ఆదివారం జనవరి 7, 2024


# గిన్నీస్ వరల్డ్ రికార్డులో చోటు



**ధర్మసాగర్, న్యూస్‌టుడే :** ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలకు చెందిన దిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ విద్యార్థులు సామూహిక నృత్య ప్రదర్శనలో అత్యంత ప్రతిభ చూపి గిన్నీస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించారని పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్ 24న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి సౌజన్యంతో 'కూచిపూడి కళా వైభవం- మహా బృంద నాట్య మండలి' వారు 3872 మంది నృత్య కళాకారులతో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం కోసం ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో పెద్దపెండ్యాల దిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ విద్యార్థులు ఎ. శ్లోక, ఎం. జోశ్విక, ఎస్. సంజన, బి. నీతన్య, జి. శార్వాణి పాల్గొన్నారు. వీరిని పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ పిళ్లై మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపల్ కిరణ్మయి అభినందించారు.